بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَ نُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 17.02.2023 (Telugu)**

# హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ గురించి భవిష్యవాణి ఆధారంగా హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్‌హు గారి కొన్ని విద్యా ఘన కార్యములను అంగీకరించి అహ్మదియేతర విద్యావంతుల అభిప్రాయములు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.02.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَ اِیَّاکَ
نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَ لَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ఫిబ్రవరి 20వ తేదీన జమాఅత్‌లో ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణిని స్మరించుకుంటారనే విషయము ప్రతి అహ్మదీకి తెలుసు. దీనిని పురస్కరించుకొని జమాఅత్‌లలో సమావేశములు కూడ నిర్వహించ బడుతాయి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు అనేక విశిష్టతలు కలిగిన ఒక కుమారుడు జన్మించునని ఈ భవిష్యవాణి ద్వారా తెలుస్తుంది.

అనంతరం హుజూరె అన్వర్ భవిష్యవాణి పదాలను వినిపించారు. తర్వాత నిర్ణీత వ్యవధిలో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) జననము, వారు (రజి) ఈ భవిష్యవాణికి అనుగణంగా తేలిన విషయములను సంక్షిప్తంగా వివరించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) గారి విద్యాపరమైన, ఇంకా వివిధ ఘనకార్యములలోని కొన్నిటిని ప్రస్తావింతును. కాని అంతకంటే ముందు మరొక విషయము గుర్తుంచుకోగలరని సూచిస్తున్నాను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) తమ బాల్యమును ఆరోగ్యపరంగా ఎంతో బలహీనంగా గడిపిరి. ప్రాపంచికపరంగా వారి విద్య శూన్యమే. కాని వారు (రజి) బాహ్యాంతర విద్యలతో పూరించబడుతారని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసెను. అందుకే అల్లాహ్ తఆలా తెలివికందని రీతిలో వారితో ఉపన్యాసములు, జుమా ప్రసంగాలు చేయించెను. సాటిలేని విధంగా వ్యాసములను వారు (రజి) రచించారు. కావున వారి రచనలు, ఖుత్బాలు, వ్యాసములు, ఉపన్యాసములు, ప్రశ్నోత్తరాల సమావేశములు మొదలగు వాటి సంఖ్యలు, పుటల ఒక పట్టిక ప్రవేశపెట్టుతున్నాను.

వారి (రజి) పుస్తకములు, ఉపన్యాసములు, లెక్చర్లు, సందేశములు, వ్యాసములు మొదలగునవి ప్రచురించబడినవి లేదా దాదా పూర్తి కావస్తున్నాయి, ముద్రణకు సిద్ధముగా వున్నాయి. ఇవి 'అన్వారుల్ ఉలూమ్' పేరుతో ముద్రించబడుతున్నాయి. ఇవి మొత్తం 38 సంపుటిలు కావచ్చును. వీటిలోని పుస్తకముల సంఖ్య 1424 గలదు. మొత్తం పుటల సంఖ్య 20340 వరకు చేరును. తఫ్సీరె కబీర్, తఫ్సీరె సఘీర్‌తో పాటు ఇతర తఫ్సీరీ సూచనలను కలుపుకొన్నచో పుటల సంఖ్య 28735 అగును. 1808 జుమా ఖుత్బాలు, 51 రమజాన్ పండుగ ఖుత్బాలు, 42 బక్రీద్ ఖుత్బాలు, 150 వివాహ ప్రకటన ఖుత్బాలు,

మజ్లిసె శూరా ప్రథమ, తృతీయ సంపుటిలు ముద్రించబడ్డాయి. వీటి పుటల సంఖ్య 2131 గలదు. ఈ పుటలన్నిటిని కలుపుకున్నచో మొత్తం దాదాపు 75 వేల పుటలు కావచ్చును.

రిసెర్చ్ సెల్ ఆధారంగా ఇంకా ముద్రించబడని ఇటువంటి వ్యాసములు, ఉపన్యాసములు, ప్రశ్నోత్తరాల సమావేశముల సారాంశమును హుజూరె అన్వర్ ప్రవేశపెట్టారు. ఇదొక గొప్ప విద్యా నిధి. వారి విద్యా అద్భుతాల ఘనకార్యములలో భాగంగా మొదటగా నేను పవిత్ర ఖుర్ఆన్ అనువాదము, తఫ్సీర్ గురించి కొన్ని సంఖ్యలు, వివరముల గురించి కొన్ని అభిప్రాయములను తెలుపుతాను. తఫ్సీరె కబీర్‌లో వారు (రజి) 59 అధ్యాయముల తఫ్సీర్ (విశ్లేషణ) చేశారు. అవి పది సంపుటిలలో ప్రచురించ బడినవి. ఇంకా వారి (రజి) అనేక తఫ్సీర్ కొరకు వ్రాసిన కాగితములు సైతం లభించినవి. వాటి సంఖ్య వేలలో వున్నది. తర్వాత అవి ముద్రించబడును. వారు తఫ్సీరె సఘీర్ రూపంలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదమును వాక్యముల రూపంలో చేశారు. ఇది వారి ఎంతో పెద్ద సేవ.

తఫ్సీరె సఘీర్ గురించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఒక చోట ఇట్లనిరి. నా దృష్టిలో ఇప్పటి వరకు అయిన పవిత్ర ఖుర్ఆన్ అనువాదములలో ఏ ఒక్క దానిలో కూడ దీనికి సమానంగా ఉర్దు వాక్యముల రూపంలో అరబీ వాక్యములను దృష్టియందుంచుకొని అనువాదము చేయబడలేదు. గడిచిన 13 వందల సంవత్సరములలో పెద్ద పెద్ద శక్తిమంతులకు అల్లాహ్ తఆలా ఈ పని చేయుటకు అనుగ్రహము ఇవ్వలేదు. కాని నాకిచ్చెను. వాస్తవానికి ఇది అల్లాహ్ తఆలా పని. అతడు తోచిన వానితో ఆ పని చేయించుకొనును.

మరొక చోట వారిట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము పవిత్ర ఖుర్ఆన్ మొత్తం అనువాదము అనగా అల్‌హందులిల్లాహ్ నుండి వన్నాస్ వరకు పూర్తి అయినది. తఫ్సీరె కబీర్‌తో తఫ్సీరె సఘీర్‌ను పోల్చి చూడగా తఫ్సీరె కబీర్‌లో లేని కొన్ని అంశములు సంక్షిప్తంగా ఇందులో వచ్చినవని కూడ తెలిసినది.

ఇలాగే ఆంగ్ల తఫ్సీరె కబీర్ వంటి గొప్ప పని చేయడమైనది. దానిని మనము ఫైవ్ వాల్యూమ్ కామెంటరీ అని అంటాము. ఈ తఫ్సీర్ ఆరంభములో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ కలముతో వ్రాసిన ఒక విజ్ఞానవంతమైన పరిచయం కూడ గలదు. ఇతర ఆకాశ గ్రంథములు వుండగా పవిత్ర ఖుర్ఆన్ అవసరమేమొచ్చినది, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితము, ఖుర్ఆన్ గ్రంథము రూపములో సమకూర్చబడుట, ఖుర్ఆన్ బోధనలు సాటిలేని విధంగా ఆకర్షణీయంగా ఉన్న విషయములను ఇందులో ఎంతో చక్కగా వారు (రజి) ప్రస్తావించారు. ఈ పరిచయం ముగింపులో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ ఇట్లు స్పష్టముగా వివరించారు. నేను హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) శిశు వుడను అయినందున నేను వారితో నేర్చుకున్న అనేక అంశములు తప్పక ఇందులో వచ్చినవి. అందుకే ఈ తఫ్సీర్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తఫ్సీర్, హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) తఫ్సీర్‌తో పాటు నా తఫ్సీర్ కూడ వచ్చినదని నేను చెప్పదలచితిని. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా పవిత్ర ఆత్మతో సత్కరించి ఈ కాలమునకు అనివార్యమైన ఆయా జ్ఞానములను వారికి ప్రసాదించినందున ఈ తఫ్సీర్ అనేక రోగులకు స్వస్థత కల్పించునని నేను ఆశిస్తున్నాను. అనేక అంధులు దీని ద్వారా చూపు పొందెదరు, చెవిటి వారు విందురు, మూగవారు మాట్లాడెదరు, కుంటివారు, వికలాంగులు నడుచుదురు. దేవదూతలు దీని అంశములకు శుభము కల్గింతురు. ఏ ఉద్దేశ ముతో ఇది ప్రచురించబడుతుందో నిశ్చయముగా ఆ ఉద్దేశము నెరవేరును. అల్లాహుమ్మ ఆమీన్.

అల్లామా నియాజ్ ఫతహ్‌పూరీ తఫ్సీరె కబీర్ గురించి ఇట్లు వ్రాసిరి. పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమునకు ఒక క్రొత్త ఒరవడిని మీరు పరిచయం చేశారనుటలో ఎలాంటి అనుమానము లేదు. ఈ తఫ్సీర్ నిస్సందేహంగా తమ ప్రత్యేక పద్ధతిలో పూర్తిగా మొదటి తఫ్సీర్‌గా నిలిచినది. ఇందులో వివేకము, గత సాహిత్యమును సమతుల్యపరచిన విధానము చాలా అద్భుతంగా వున్నది.

హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) అస్తమించినప్పుడు మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాదీ ఇట్లు అభిప్రాయపడ్డారు. పవిత్ర ఖుర్‌ఆన్ విద్యలను అంతర్జాతీయ స్థాయిలో వ్యాపింపజేయుట, ఇస్లాం ప్రచారమును ప్రపంచవ్యాప్తంగా అందించుటకు వారు ఎంతో క్రియాశీలకంగా, సాహసముతో తమ ప్రయత్నములను తమ సుదీర్ఘ జీవితములో కొనసాగించారు. ఇందుకు అల్లాహ్ తఆలా వారికి ప్రతిఫలము నొసంగుగాక!

తఫ్సీరె సఘీర్ పట్ల ఇమ్రోజ్ లాహోర్ పత్రిక ఇట్లు వ్రాసెను. ఇప్పుడు తఫ్సీరె సఘీర్ గురించి తెలుపదలచినాము. అహ్మదియ్య జమాఅత్ అధినేత కీ॥ శే॥ అల్‌హాజ్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ వివేక కృషి ఫలితమిది. అరబి భాగములను ఉర్దు అనువాదముతో పాటు కొన్ని వివరణములు, తఫ్సీరీ సూచనలను వ్రాశారు. అనువాద, వివరణల భాష ఎంతో సులభంగా, అందరికి అర్థమయే రీతిలో ఉన్నది.

వార పత్రిక ఖిందీల్ 1966 వ సం॥లో ఇట్లు వ్రాసెను. తఫ్సీరె సఘీర్‌లో అనువాదము, సూచనలు చాలా సులభమైన భాషలో ఉన్నాయి. తద్వారా ప్రతి ఒక్కరు తమ తమ అర్హతను దీనితో లబ్ది పొందవచ్చును. అనువాదము, తఫ్సీర్‌లో గత సమస్త వివరణకర్తల అనువాదము, విశ్లేషణలను దృష్టియందుంచుకున్నారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఇంతటి గొప్ప రీతిలో అలంకరించి ముద్రించుట నిశ్చయముగా ఇస్లాం గొప్ప సేవ అనబడును.

ఇలాగే ఖుర్‌ఆన్ ఆంగ్ల తఫ్సీర్‌లోని ధార్మిక, సాహిత్య విశిష్టతలు యూరప్‌లోని గొప్ప విద్యావంతులను ప్రభావితం చేసినవి. వారు దీని గురించి అద్భుతమైన అభిప్రాయములను వెల్లడించారు. ఉదా॥ ప్రఖ్యాత విద్యావంతులు ఏ ఆర్బరీ ఇట్లు వ్రాశారు. తఫ్సీర్ ఆరంభములో ఒక సుదీర్ఘ పరిచయము గలదు. దీనిని స్వయంగా మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు రచించారు. ఈ పనిని ఇస్లాంకు విద్యాపరంగా అందించిన పరిశోధనాత్మక అద్భుత గుర్తుగా అభివర్ణించినచో ఎలాంటి అతిశయోక్తి కాదు. దీనిని సిద్ధము చేస్తున్నప్పుడు ప్రతి దశలో మంచి పుస్తకముల తఫ్సీర్, నిఘంటువు, పరిశోధన మొదలగు వాటితో లబ్ది పొందినారు. అనువాదములో వ్రాయబడిన ఆంగ్లము లోపాలకతీతంగా, తప్పులు లేకుండా, ఎంతో సాహిత్యపరమైనది. ముస్లిమేతరుల విమర్శల ఖండన సైతం ఇందులో ఉన్నది.

ఉపన్యాస రూపంలో హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) మనకు అందించిన విజ్ఞాన సంపదను బయటి వారు ఎలా చూశారో తెలుపుటకు కొన్ని అభిప్రాయములను వినిపించెదను. ఉదా॥ 'నిజామె నౌ" (నూతన వ్యవస్థ) అనే శీర్షికతో వారి ఒక ఉపన్యాసమున్నది. దీని గురించి ఈజిప్టు విద్యావంతులు అబ్బాస్ మహ్‌మూద్ గారిట్లు వ్రాసిరి. ఈ పిలుపు యూరప్, అమెరికాలోని ఆంగ్లేయుల శ్రేణిలో వ్యాపింపజేసినచో లేదా స్వయంగా భారత దేశము, ఆసియా ఖండములో వ్యాపింపజేసినచో నిశ్చయముగా గొప్ప ప్రభావము చూపును.

ఇలాగే "ఇస్లాంలో ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్' (ఇస్లాంలో విభేదాల ఆరంభము) అను పేరుతో వారి ఒక లెక్చర్ గలదు. ఇదెంతటి విజ్ఞానవంతమైన, ఇస్లాం చరిత్రను చక్కగా వివరించిన లెక్చర్ అనగా పెద్ద పెద్ద చరిత్రకారులు కూడ హుజూర్ (రజి) ఎదుట చిన్న విద్యార్థులుగా తమను తాము భావించుకో

సాగిరి. ఇస్లామీయ కాలెజ్ లాహోర్ ప్రొఫెసర్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ గారు ఇట్లనిరి. నా దృష్టిలో ఇంతటి నిదర్శనములతో కూడిన ప్రసంగమును ఇస్లామీయ చరిత్ర పట్ల ఆసక్తి కలిగిన ప్రజలు ఎన్నడు పఠించలేదు కావచ్చును.

వారి మరొక ఉపన్యాసము 'ఇస్లాం ఆర్థిక వ్యవస్థ' గురించి కూడ ఉన్నది. ఈ ఉపన్యాసము రెండున్నర గంటల వరకు కొనసాగినది. ఉన్నత విద్యావంతుల శ్రేణిలోని వేలాది మంది దీనిని విన్నారు. లాలా రామ్ చందర్ అడ్వకేట్ లాహోర్ హైకోర్ట్ ఇట్లు అభిప్రాయపడిరి. ఈ ఉపన్యాసమును వినడంతో నాకు చాలా ప్రయోజనము కలిదినది. ఇస్లాం తన చట్టములలో కేవలం ముస్లిములనే దృష్టియందుంచు కొన్నదని నేను ఇంతకు ముందు భావించేవాడిని. ఇది నా తప్పిదము. కాని నేడు అహ్మదియ్యా జమాఅత్ ఇమామ్ ఉపన్యాసముతో ఇస్లాం మానవులందరికి సమాన హక్కులను బోధిస్తుందని తెలిసినది.

1924 సం॥లో హుజూర్ (రజి) యూరప్‌లో పర్యటించారు. మార్గమధ్యలో అరబ్ దేశములలో కూడ విడిది చేశారు. ఈ సందర్భమును పురస్కరించుకొని 'ఫత్‌హుల్ అరబ్' దమిష్క్ అనే పత్రిక తన సంచిక 10 ఆగస్టు 1924 ప్రచురణలో ఇట్లు పేర్కొనెను. ఖలీఫా గారు వయసు 40 సం॥లు వుంటుంది. ముఖముపై నల్లటి, గాఢమైన గడ్డముంటుంది, ముఖము గోధుమ రంగులో వుంటుంది. గౌరవ, మర్యాదలు ముఖములో స్పష్టంగా కనిపిస్తాయి. రెండు కండ్లు తెలివి తేటలకు, అసాధారణ వివేకమునకు ప్రతీక. మంచు వంటి తెల్లటి తల పాగా కట్టుకొని వుండగా మీరు వారి ముఖ కవలికలను చూసి వారి మేధస్సు ను ఇట్లే నమ్మేయగలరు. మీరు వారిని అర్థము చేసుకోక ముందే మిమ్ములను వారు మంచిగా అర్థము చేసుకోగల వ్యక్తి ముందట మీరు నిలబడ్డారని తెలుసుకోగలరు. వారి పెదవులపై చిరునవ్వు ఎల్లప్పుడు మెరుస్తుంది. ఒక్కోసారి అది బహిర్గమగుతుంది మరొక్క సారి గుప్తముగా వుంటుంది. ఈ చిరునవ్వు వెనకాల వున్నటువంటి అర్థము, వైభవమును చూసినచో ఆశ్చర్యపోవడం మీ వంతవుతుంది.

ఇటువంటి అనేక అభిప్రాయములు వున్నాయి. నేను సమాకూర్చుకున్న అభిప్రాయములు చాలా వుండెను. కాని సమయభావము వలన సారాంశముగా ప్రవేశపెట్టబడెను. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు భవిష్యవాణీలో తెలిపిన విషయములన్నియు హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ అహ్మద్ (రజి) గారి వ్యక్తిత్వములో పూర్తి అయినవి. వారికి అల్లాహ్ తఆలా నొసంగిన విద్య, జ్ఞానముతో ఎంతటి పెద్ద విద్యావంతుడైనను పోటీ పడలేకపోయెను. వారు (రజి) అందించిన సాహిత్యము జమాఅత్ నిధి. ముద్రించబడిన వారి (రజి) ఖుత్బాలు, ఉపన్యాసములు మొదలగు వాటిని మనము పఠించవలెను. ఇప్పుడు అనవాదము కూడ చేయబడుతుంది. ఈ విజ్ఞాన నిధిని సద్వినియోగం చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ

اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ أَنْ لَّا اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ،

عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ

لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*